# జిల్లాలో పగడ్బందీగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ..




ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న జెడ్పిటీసీ ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ..

–రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పూనేతా వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్, జిల్లా వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్..

కాకినాడ,అక్టోబరు 19:(జీఎస్ బి వార్త) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం జడ్పిటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో పగడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పూనేతా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై తగు దిశా నిర్దేశం చేశారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా స్థానిక సంస్థలు వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి ప్రారంభం కానున్న జడ్పిటీసీ ఎంపిటిసి నామినేషన్ ప్రక్రియకు చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషనర్.. దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పగడ్బందీ గా చేయడం జరిగిందన్నారు. కాకినాడ జెడ్పీటీసీ ఎన్నికలకు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద, ఎంపీటీసీలకు ఆయా మండల కేంద్రాల్లో నామినేషన్ల వేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిజిస్ట్రేషన్ కౌంటర్, రిసెప్షన్ సెంటర్స్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వీడియోలో కాన్ఫరెన్స్ కు జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమార్, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుకు భారీ మెజారిటీ తో గెలిపించండి... మంత్రి సుభాష్

## పలు వార్డుల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం



కాజులూరు రామచంద్రపురం (జి ఎస్ బి వార్త) అక్టోబర్ 19: రామచంద్రపురం మున్సిపాలిటీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతరాయంగా కొనసాగేందుకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు పట్టణంలోని 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు పిలుపునిచ్చారు.రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుకు మద్దతుగా మంత్రి సుభాష్ సోమవారం పట్టణంలోని 4,22 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యావంతుడైన మేడిశెట్టి శేషారావుకు 30 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు పట్టణ అభివృద్ధికి అవసరమైన అనుభవం కూడా ఆయనకు ఉందని పేర్కొన్నారు. అటువంటి నాయకుడిని మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించి రామచంద్రపురం అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తనపై నమ్మకంతో 8,500 ఓట్ల మెజారిటీని అందించి గెలిపించారని మంత్రి సుభాష్ గుర్తుచేశారు. అదే నమ్మకాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగిస్తూ, ఈసారి 12 వేల నుంచి 15 వేల ఓట్ల భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లుగా రామచంద్రపురం పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలని మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పట్టణంలో మరింత అభివృద్ధి సాధించాలంటే మున్సిపాలిటీలోనూ కూటమి బలమైన పాలన ఉండాలని పేర్కొన్నారు. అందువల్ల 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఒక అవకాశం కల్పించి ఆశీర్వదించాలని, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు. అంతకుముందు మేడిశెట్టి శేషారావు పట్టణంలోని పలువురు ప్రముఖులను వ్యక్తిగతంగా కలిసి, తన విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఆయా వార్డుల్లో కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంది

## ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి అక్టోబర్19 ( జి ఎస్ బి వార్త ) : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనపర్తిలోని నియోజకవర్గ కూటమి కార్యాలయంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార నినాదం "చెప్పాం... చేస్తున్నాం" పోస్టర్‌ను టీడీపీ అనపర్తి నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు,చెప్పని వాటిని కూడా ఈ రెండేళ్ల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపించిందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం,మౌలిక వసతుల కల్పన జరుగుతోందని, ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు. అనపర్తి టీడీపీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో సుమారు 95 శాతానికి పైగా ఇప్పటికే అమలయ్యాయని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్‌తో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, సంక్షేమం-అభివృద్ధిని పరుగులు తీయిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో కొండంత నమ్మకం ఉందని స్పష్టం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జుత్తిక సూర్యకుమారి, ఆళ్ల గోవిందు, ఎలుగుబంటి సత్తిబాబు, సత్తి దేవదానబాబా,జనసేన నాయకులు రావాడ నాగు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అదనపు స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్ల పై కలెక్టర్ సందర్శన



కాకినాడ,అక్టోబరు 19:(జీఎస్ బి వార్త) : జిల్లాలో 2026లో నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనంగా ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల కోసం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం సాయంత్రం ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధి లోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా,సజావుగా నిర్వహించేందుకు కళాశాల ప్రాంగణం లో ఏర్పాటు చేయనున్న అదనపు స్ట్రాంగ్ రూమ్‌లు,ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమైన గదులు, స్థలాలను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు,భద్రతా ప్రమాణాలు, ప్రవేశ మార్గాలు, ఇతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు పటిష్టమైన భద్రత మధ్య నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, 24 గంటల భద్రత, పోలీసు బందోబస్తు, అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్ట్రాంగ్ రూమ్‌లు,ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జెడ్పీ సీఈఓ వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు, అదనపు ఎస్పీ ఎం. కిషోర్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వార్డుల సరిహద్దుల గుర్తింపుపై ప్రత్యేక శిక్షణ



కాకినాడ, అక్టోబర్ 19(జీఎస్ బి వార్త): కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల పరిధులను సమగ్రంగా గుర్తించి, ఓటర్ల జాబితాతో కూడిన తుది వివరాల ప్రచురణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని డిప్యూటీ సిటీ ప్లానర్ కె.వి. కృష్ణారావు సూచించారు. ఈ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా సరిహద్దులను గుర్తించాలని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సెక్రటరీలకు స్పష్టం చేశారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు, రెవెన్యూ సెక్రటరీలతో డిప్యూటీ సిటీ ప్లానర్ కె.వి. కృష్ణారావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 24వ తేదీన ఓటర్ల జాబితాతో కూడిన వార్డుల వివరాల ప్రచురణకు సంబంధించిన ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలోని వార్డుల సరిహద్దులను స్పష్టంగా గుర్తించడంతోపాటు, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, వార్డుల వారీగా సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాల ప్రచురణలో ఎలాంటి జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టిపిఎస్ రామ్మోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు స్వర్ణ వార్డ్ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు రెవెన్యూ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా వాలీబాల్ టోర్నమెంట్...

## 16 టీములు హాజరు



సామర్లకోట, అక్టోబర్ 19, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలో పెద్దాపురం నియోజకవర్గస్థాయి ప్రజ్వల్ దేవ్ మెమోరియల్ మెన్ నాకౌట్ టోర్నమెంట్ స్థానిక ఇందిరా పార్కులో ఘనంగా జరుగుతున్నాయి. సామర్లకోట బలుసుల పేట ఇందిరా కాలనీ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో 16 టీములు పాల్గొంటున్నట్టు నిర్వాహకులు, విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయులు ఎండి వి ప్రసాద్ లు చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం ఆరు గంటల నుంచి ఫ్లడ్ లైట్ల కాంతిలో ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఈ పోటీలకు రెఫరీలుగా వాలీబాల్ జాతీయ రెఫరీలు రౌతులపూడి గవర్నమెంట్ హై స్కూల్ పిడి ప్రసాద్, లక్ష ఇంటర్నేషనల్ హై స్కూల్ పిడి వాసు లు వ్యవహరిస్తున్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ టోర్నమెంట్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ. 10,016, రెండవ బహుమతిగా రూ. 50,016లు, మూడో బహుమతిగా రూ. 30,016 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు ప్రముఖుల చేతుల మీదుగా అందించనున్నట్టు ఎండివి ప్రసాద్ తెలిపారు. అలాగే టోర్నమెంట్లో బెస్ట్ స్పైకర్, బెస్ట్ సెట్టర్ లకు ప్రత్యేక బహుమతులు అందించడం ఉన్నట్టు చెప్పారు. రెండో రోజు పోటీలను విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు దేవానంద్, ఎండి వి ప్రసాద్, తదితరులు ప్రారంభించగా ఉత్కంఠ భరితంగా వాలీబాల్ పోటీలు కొనసాగుతున్నాయి.

# జనసేన వార్డు ఇంచార్జి వైసీపీ లో చేరిక

సామర్లకోట, అక్టోబర్ 19, జి ఎస్ బి వార్త : సామర్లకోట గణేష్ కాలనీ ప్రాంతానికి చెంది పలువురు సోమవారం వైసిపి పార్టీలోకి చేరారు. వైసిపి పార్టీలో జాయిన్ అయినా వారికి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దవులూరి దొరబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. 3వ వార్డు జనసేన ఇంచార్జి గొల్లపల్లి సత్యనారాయణ తో పాటు పలువురు వైసీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మర్రి శేషారావు, పాలికి చంటి, ఇరుసుమళ్ళ సాయి, కచ్చా రాజు తదితరులు పాల్గొన్నారు.



# కరప లో శ్రీ కాశీ వారాహి అమ్మ వారిని దర్శనం చేసుకున్న కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు



కరప అక్టోబర్ 19:(జీఎస్ బి వార్త) కరప– పెనుగుదురు మధ్య కొరిపల్లి గ్రామాలలో శ్రీ కాశీ వారాహి అమ్మవారి ఆలయాన్ని కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు సోమవారం దర్శించుకున్నారు. విజయ దశమి సందర్భంగా పల్లంరాజు ఆలయానికి వెళ్ళగా ఆయనకి ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఆహ్వానించారు. అర్చకులు ఆయనకు విశేష పూజలు చేసి ఆలయ విశిష్టతను తెలియజేశారు. అనంతరం గోత్రనామాలతో విశేష పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని పల్లంరాజు చెప్పారు. గొర్రిపూడి గ్రామానికి చెందిన భక్తులు 300 మంది అమ్మవారికి సారె చీర అందించారు.

# డ్రగ్స్ మాఫియాను ప్రోత్సహిస్తున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

## డ్రగ్స్‌తో వైసీపీ నాయకులు పట్టుబడటం నీతిమాలిన చర్య

## కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఘాటు విమర్శలు



కాకినాడ సిటీ అక్టోబర్ 19 జి ఎస్ బి వార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల ముసుగులో నేర చరిత్ర ఉన్నవారిని ప్రోత్సహిస్తూ, డ్రగ్స్ మాఫియాకు నిలయంగా మారడం దారుణమని, డ్రగ్స్ మాఫియాను ప్రోత్సహిస్తున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు. సోమవారం కాకినాడ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ప్రధాన అనుచరుడైన మాజీ కార్పొరేటర్ ఇటీవల కేరళలో విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొస్తూ అక్కడి పోలీసులకు పట్టుబడినట్లు వచ్చిన వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఎంపీ పేర్కొన్నారు. డ్రగ్స్ మాఫియా కారణంగా యువత జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని, ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మత్తు పదార్థాల అక్రమ రవాణా చేస్తూ వైసీపీ నాయకులు పట్టుపడడం దారుణమన్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేరళలో డ్రగ్స్ తో పట్టుబడ్డ వైసిపి నాయకులను అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిపి, డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను గుర్తించాలని, దోషులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల

## పోలవరం జిల్లాలో 12 జెడ్పీటీసీ, 101 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్

రంపచోడవరం(జీఎస్ బి వార్త) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, పోలవరం జిల్లాలోనూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21వ తేదీ బుధవారం నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు.

జిల్లాలో 12 జెడ్పీటీసీ, 101 ఎంపీటీసీ స్థానాలు : పోలవరం జిల్లా ఏర్పాటైన అనంతరం జిల్లాలోని 12 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 12 జెడ్పీటీసీ స్థానాలకు, 101 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారుల నియామకం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి, సిబ్బంది సమీకరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో ఓటర్ల వివరాలు : జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 2,78,545 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,32,408 మంది పురుషులు, 1,46,121 మంది మహిళలు, ఇతరులు 16 మంది ఉన్నట్లు వివరాలు వెల్లడించారు.

రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది : ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్పీటీసీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను, ఎంపీటీసీ స్థానాలకు సంబంధిత అధికారులను నియమించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందిని నిబంధనల మేరకు కేటాయించనున్నారు. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లను సమన్వయం చేస్తూ, పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోనున్నారు.

ఎన్నికల వ్యయ పరిమితులు, డిపాజిట్లు : ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ.1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ.3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.3,000, ఇతర అభ్యర్థులకు రూ.6,000 డిపాజిట్‌గా నిర్ణయించారు. ఎన్నికల వ్యయ పరిమితి ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్దేశించారు. అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ఎన్నికల వ్యయ వివరాలను నిర్దేశిత విధానంలో నిర్వహించాలని సూచించారు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత : నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయడంతో పాటు, నగదు, మద్యం, ఇతర ప్రలోభాల పంపిణీపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాల ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ఖరారు, గెజిట్ ప్రచురణ వంటి ముందస్తు ప్రక్రియలను పూర్తి చేసినట్లు వెల్లడించారు. పోలవరం జిల్లాలోనూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.

# సామర్లకోట లో 168 వార్డు సభ్యులు, 7 చైర్మన్ నామినేషయిన్ లు ఆమోదం



సామర్లకోట, అక్టోబర్ 19, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చైర్మన్ పోటీకి 7, వార్డు సభ్యుల పోటీకి 168 నామినేషన్లు ఆమోదించబడినట్టు మున్సిపల్ కమిషనర్ ఎం కనకారావు తెలిపారు. సోమవారం రాత్రి ఆయన తెలుపుతూ చైర్మన్ పోటీలో మొత్తం 18 నామినేషన్లు దాఖలాగా వాటిలో 11 నామినేషన్లు రిజెక్ట్ అయినట్టు తెలిపారు. ఏడు నామినేషన్లు సక్రమంగా ఉండగా వాటిలో జనసేన 2, వైయస్సార్సీపి 3, కాంగ్రెస్ పార్టీ 1, ఇతరులు 1గా ఉన్నట్టు తెలిపారు. ఇక పట్టణంలోని 36 వార్డులకు సంబంధించి 239 నామినేషన్లు దాఖలవుగా ఉదయం నుంచి చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో 71 నామినేషన్లు రిజెక్ట్ అయినట్టు తెలిపారు. 168 నామినేషన్లు సక్రమంగా ఉండగా వాటిలో తెలుగుదేశం పార్టీ నుంచి 46, జనసేన పార్టీ నుంచి 23, వైయస్సార్సీపి నుంచి 73, కాంగ్రెస్ పార్టీ నుంచి 2, బిజెపి నుంచి 5, సిపిఎం నుంచి 2, సిపిఐ నుంచి 1, స్వతంత్ర అభ్యర్థుల నుంచి 15, ఇతరులుగా 1 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు తెలిపారు. ఇలా ఉండగా 21వ తేదీ బుధవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం నిర్వహిస్తుండగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఆ కార్యక్రమానికి పూర్తిగా సహకరించాలని కమిషనర్ కనకరావు కోరారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## రివ్యూను 'ఫుట్ బాల్ గేమ్'గా మార్చుతున్నారా?



సినిమా రివ్యూ ఇవ్వడం తప్పు కాదు. ఒక మూవీతే నచ్చిందని, నచ్చకపోతే నచ్చలేదని చెప్పడంలోనూ తప్పు లేదు. కానీ రివ్యూ విషయంలో మూవీ టీమ్స్, రివ్యూ ఇచ్చేవారి మధ్య జరిగే డిబేట్స్ కొన్నిసార్లు అసలు విషయాన్ని పక్కకు నెట్టేస్తున్నాయి. ఎవరి అభిప్రాయం సరైనదనే వాదనలో ప్రేక్షకులు గందరగోళానికి గురవుతున్నారు. రివ్యూ అనేది మూవీ టీమ్ కు, రివ్యూ ఇచ్చేవారికి మధ్య ఫుట్‌బాల్ ఆటలా మారకూడదనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. నిజానికి ఒకప్పుడు సినిమా రివ్యూలకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. పత్రికల్లో వచ్చే రివ్యూలను ప్రేక్షకులు ఆసక్తిగా చదివేవారు. ఇప్పుడు వెబ్ సైట్లు, యూట్యూబ్ ఛానళ్లు, సోషల్ మీడియా ద్వారా ఎన్నో అభిప్రాయాలు అందుబాటులోకి వచ్చాయి. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన విషయాలను, నచ్చని అంశాలను చెప్పగలుగుతున్నారు. ఆ ఛేంజ్ ను తప్పుగా చూడాల్సిన అవసరం లేదు. అయితే రివ్యూల విషయంలో అసలు సమస్య అభిప్రాయాలు చెప్పడంలో లేదు. సినిమా చూడకుండానే కొందరు రివ్యూలు ఇవ్వడమే. ఒక సినిమాను చూసిన తర్వాత అది ఎలా ఉందో చెప్పడం, అందులోని మిస్టేక్స్ వివరించడం సహజం. కానీ సినిమా చూడకుండానే దాని గురించి ఒక నిర్ణయానికి వస్తే, ఆ ప్రేక్షకులు ఎలా నమ్మగలరు. అందుకే రివ్యూలను తప్పుబట్టడం కంటే, వాటిని ఇచ్చే పద్ధతిలో ఛేంజ్ రావాలి. భిన్నమైన అభిప్రాయాలే సినిమా చర్చను ఇంట్రెస్టింగ్ గా మారుస్తాయి. కాబట్టి రివ్యూ ఇచ్చేవారు తమ అభిప్రాయాన్ని చెప్పడంలో తప్పు లేదు. మూవీ టీమ్స్ కూడా ప్రతి ఒక్కరి నుంచి ప్రశంసలే రావాలని ఆశించకూడదు. విమర్శలు వచ్చినప్పుడు వాటిని కూడా ఒక అభిప్రాయంగా చూడగలగాలి. కానీ రెండు వైపుల మధ్య వాదనలు పెరిగి, ఎవరు ఎవరిని తప్పుబట్టారనే చర్చే మెయిన్ గా మారితే అసలు ప్రయోజనం ఉండదు. ఒకవైపు సినిమా టీమ్, మరోవైపు రివ్యూ ఇచ్చేవారు.. వీరి మధ్య జరిగే కామెంట్స్ వార్ లో ఆడియన్స్ కూడా ఏది నమ్మాలో తెలియని పరిస్థితి రావచ్చు. అందుకే రివ్యూలను ఫుట్ బాల్ గేమ్ గా మార్చవద్దంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు సీనియర్ నటుడు నరేష్. రీసెంట్ గా థియేటర్స్ రిలీజ్ అయిన క్రేజీ కళ్యాణం మూవీ ఈవెంట్ లో ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. రివ్యూల వ్యవస్థ గొప్పదని చెబుతూనే, మూవీ చూడకుండా రివ్యూ ఇవ్వకూడదని అన్నారు. అంటే రివ్యూలు ఉండకూడదని కాదు.. వాటి విషయంలో నిజాయతీ ఉండాలన్నదే ఆయన కామెంట్స్ ఉద్దేశం. ఎవరి అభిప్రాయం వారిది. దాన్ని గౌరవిస్తూనే, సినిమా చూడకుండా రివ్యూ ఇవ్వకూడదనే కనీస బాధ్యతను అంతా గుర్తుంచుకోవాలి. అప్పుడే రివ్యూలు తమ అసలు ఉద్దేశాన్ని నిలబెట్టుకుంటాయి. లేకపోతే సినిమా ఎలా ఉందనే చర్చ పక్కకు వెళ్లి, ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారనే ఫుట్ బాల్ గేమ్ గానే మిగిలిపోతుంది.

## భగవంత్ కేసరి ఏ ౩ ఏళ్లు తెలియని విషయాలెన్నో!




నటసింహ నందమూరి బాలకృష్ణ.. అటు ఓటమెరుగని దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తొలిసారి చేసిన చిత్రం భగవంత్ కేసరి. 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంలో నందమూరి బాలకృష్ణ హీరోగా, కాజల్ అగర్వాల్ హీరోయిన్గా నటించారు. ప్రముఖ యంగ్ బ్యూటీ శ్రీ లీల ఇందులో బాలయ్య కూతురుగా నటించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై తెరకెక్కిన ఈ చిత్రం 2023లో అత్యధిక కలెక్షన్స్ వసూలు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది.. ఇకపోతే ఈ సినిమా విడుదలై నేటితో మూడేళ్లు కావడంతో ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చూపు తిప్పుకోలేని అందంతో! ఈ సినిమా విడుదలకు ముందే ప్రీ రిలీజ్ బిజినెస్ లో సుమారుగా రూ.70 నుండి రూ.75 కోట్ల వరకు రాబట్టి బాలకృష్ణ కెరియర్ లోనే ఒక రికార్డును నమోదు చేసుకుంది. ఇక ట్రైలర్ రాకముందే.. సినిమా విడుదలకు రెండు నెలల ముందే మేజర్ బిజినెస్ డీల్స్ క్లోజ్ కావడం విశేషం. ఇకపోతే ఈ సినిమా విడుదలైన కేవలం 6 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా 104 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించి, భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు ఈ సినిమా పలు కేంద్రాలలో 50 రోజుల ప్రదర్శన పూర్తిచేసుకుని విజయవంతంగా ప్రదర్శించబడింది కూడా.. 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో ఉత్తమ తెలుగు చలనచిత్రంగా ఈ సినిమా నిలిచింది. అలాగే తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డులలో తృతీయ ఉత్తమ చలన చిత్ర పురస్కారాన్ని కూడా సొంతం చేసుకుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కూడా ఈ చిత్రం ద్వారా విలన్ గా తొలిసారి తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమయ్యారు. బాలయ్య కెరియర్లో 108వ చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని సాహూ గారపాటి , హరీష్ పెద్ది నిర్మించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో హరీష్ పెద్దికి ఇదే చివరి సినిమా కావడం గమనార్హం. సాధారణంగా బాలకృష్ణ నటించిన సినిమాలలో కేవలం మాస్ యాక్షన్ మాత్రమే కాకుండా అమ్మాయిలను ధైర్యంగా పెంచాలి. ఆర్మీలోకి పంపాలి అనే బలమైన మహిళా సాధికారత కోణాన్ని ఇందులో చూపించారు. మొదటిరోజు ప్రపంచ వ్యాప్తంగా 20 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించిన ఈ సినిమా మొత్తం మీద 104 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక ఈ చిత్రానికి సంగీతాన్ని తమన్ అందించారు.

## కొత్త మూవీ.. మహేష్ మారిపోయాడు!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు అంటేనే తక్కువ ప్రమోషన్లు.. సినిమా రిలీజ్ కు ముందు తక్కువ ఇంటర్వ్యూలు, ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ తోనే ఆయన తన మూవీ ప్రమోషన్స్ ను కంప్లీట్ చేస్తారనే పేరుంది. మిగతా హీరోల్లా వరుసగా మీడియా మీట్స్ లో పాల్గొనడం, వేర్వేరు సిటీస్ తిరుగుతూ సినిమాను ప్రమోట్ చేయడం, సోషల్ మీడియాలో సందడి చేయడం పెద్దగా అలవాటు లేదు. కొంతకాలంగా మహేష్ బాబు అలాగే చేస్తున్నారు. కానీ ఇప్పుడు తన కొత్త మూవీ.. దర్శకధీరుడు రాజమౌళితో చేస్తున్న వారణాసి సినిమా కోసం మాత్రం మహేష్ బాబు ఇప్పుడు తన పద్ధతిని మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లూ ప్రమోషన్లకు పెద్దగా సమయం కేటాయించని ఆయన.. ఈసారి నెలల ముందే ప్రమోషనల్ ఈవెంట్స్ కు రెడీ కావాల్సి వస్తోందట. నిజానికి ఆ సినిమాను వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలనేది మూవీ టీమ్ బిగ్ టార్గెట్. అందుకే ప్రమోషన్స్ కు సంబంధించి ఇప్పటికే స్పెషల్ ప్లాన్ ను మేకర్స్ రెడీ చేసినట్లు సమాచారం. ఏయే నెలల్లో, ఏయే తేదీల్లో అందుబాటులో ఉండాలనే వివరాలతో మహేష్ కు ఓ షెడ్యూల్ అందినట్లు ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. జనవరి 2027 నుంచి ఏప్రిల్ 7వ తేదీ సినిమా విడుదలయ్యే వరకు ఆయన ప్రమోషనల్ ఈవెంట్స్ కోసం కోసం కంప్లీట్ గా టైమ్ కేటాయించాల్సి ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. దీంతో సాధారణంగా సినిమా విడుదలకు కొద్ది రోజుల ముందు మాత్రమే ప్రమోషన్స్ లో కనిపించే మహేష్ బాబు.. ఈసారి దేశంలోని మెయిన్ సిటీస్ తో పాటు ఇంటర్నేషనల్ స్టేజెస్ పై సందడి చేయాల్సి రావచ్చు. ముఖ్యంగా వరల్డ్ వైడ్ గా సినిమాను ప్రేక్షకులకు పరిచయం చేయాలంటే హీరో కూడా ప్రమోషన్స్ లో చురుగ్గా ఉండటం అవసరం. అందుకే తన ఎప్పుడూ ఫాలో ప్రాసెస్ ను పక్కన పెట్టి, ప్రమోషన్స్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇక రాజమౌళి సినిమాల మార్కెటింగ్ స్ట్రాటజీ గురించి స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి చిత్రాలతో ఇండియన్ సినిమాకు ఇంటర్నేషనల్ రేంజ్ లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఆయన.. ఇప్పుడు మహేష్ బాబుతో చేస్తున్న సినిమాను కూడా భారీ స్థాయిలో ప్రేక్షకులకు చేరువ చేయాలనుకుంటున్నారు. అందుకే ప్రమోషన్స్ ను ముందుగానే ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మహేష్ ప్రమోషనల్ షెడ్యూల్ కు సంబంధించిన పూర్తి వివరాలు అఫీషియల్ గా తెలియాల్సి ఉంది. అలా వారణాసి కోసం మహేష్ బాబు తన పాత పద్ధతిని మార్చుకుంటున్నారనే వార్త అభిమానుల్లో ఇంట్రెస్ట్ పెంచుతోంది. ఇన్నాళ్లూ స్క్రీన్ పై తన ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ స్టార్.. ఇప్పుడు సినిమా ప్రమోషన్స్ కు ఎక్కువ సమయం కేటాయించబోతున్నారన్న మాట. అదే జరిగితే.. మహేష్ బాబు తన క్రేజ్ ను వరల్డ్ వైడ్ గా పెంచుకునే అవకాశం ఉంటుంది. ప్రమోషన్స్ విషయంలో కూడా మారిపోయినట్లే అవుతుంది.

## చిరు - బాలయ్య మల్టీస్టారర్: రాజమౌళి తలుచుకున్నా అది సాధ్యం కాని కలేనా?



మెగాస్టార్ చిరంజీవి– నటసింహ బాలకృష్ణ తెలుగు సినిమా పరిశ్రమలో రెండు సమాంతర ధృవాలు వంటివారు. దశాబ్దాలుగా టాలీవుడ్‌ను తమ భుజస్కంధాలపై మోస్తూ బాక్సాఫీస్ వద్ద ప్రత్యేకమైన మాస్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న ఇద్దరు దిగ్గజాలు ఒక్కసారైనా వెండితెరను పంచుకుంటే చూడాలని కోరుకోని అభిమాని ఉండడు. దశాబ్దాల కాలంగా ఇండస్ట్రీలో వినిపిస్తున్న అరుదైన కాంబినేషన్ కోసం తెలుగు సినీ ప్రియులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే కోట్లాది మంది అభిమానుల కల నిజమయ్యే అవకాశం ఉందా? అంటే టాలీవుడ్ వర్గాల నుంచి వస్తున్న సమాధానం అసాధ్యం అనే వస్తోంది. ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించే సత్తా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుకు ఉందని కొందరు భావిస్తున్నారు. ఒకవేళ చిరంజీవి స్వయంగా బోయపాటికి అవకాశం ఇచ్చినా? ఇద్దరు హీరోల స్థాయిని.. వారి మాస్ ఇమేజ్‌ను ఒకే ఫ్రేమ్‌లో బ్యాలెన్స్ చేయడం కత్తి మీద సామే అవుతుంది. ఇటీవల కోలీవుడ్ ట్రెండ్‌కు తగినట్లుగా నెల్సన్ దిలీప్ కుమార్ వంటి దర్శకుల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. కానీ విభిన్న కథాంశాలతో దూసుకుపోయే ఇలాంటి దర్శకులు సైతం చిరు– బాలయ్య లాంటి లెజెండ్స్‌ను ఒకే సినిమాకు ఒప్పించడం.. వారి అభిమానుల అంచనాలను అందుకోవడం అసాధ్యమనే చెప్పాలి. ఇక తెలుగు చలనచిత్ర పరిశ్రమను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లిన దర్శక ధీరుడు రాజమౌళి తలుచుకుంటే సాధ్య మవుతుందని చాలా మంది నమ్ముతారు. కానీ జక్కన్న లాంటి మాస్టర్ మైండ్ డైరెక్టర్ రంగంలోకి దిగినా? ఈ మల్టీస్టారర్ పట్టాలెక్కడం కష్టమేననే బలమైన వాదన వినిపిస్తోంది. రాజమౌళి సినిమాలకు చాలా ఏళ్ల సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఇద్దరు సీనియర్ స్టార్ హీరోలు ఇతర కట్టుబాట్లు, రాజకీయ బాధ్యతలు, వరుస కమిట్‌మెంట్ల మధ్య రాజమౌళి టైమ్ టేబుల్‌కు సర్దుబాటు చేయడం దాదాపు అసాధ్యమైన విషయమే. అంతే కాదు ఈ కాంబినేషన్ వెనుక లెక్కలు ఎంతో క్లిష్టంగా ఉంటాయి. కథా చర్చల దగ్గరి నుంచి స్క్రీన్ స్పేస్, పాత్రల ప్రాధాన్యత, డైలాగులు, పారితోషికాలు, చివరికి టైటిల్ కార్డ్స్ వేసే విధానం వరకు ప్రతి విషయంలోనూ చాలా సమీకరణాలు ముడిపడి ఉంటాయి. ఇండస్ట్రీలో చిరంజీవి ఒక సందర్భంలో బాలయ్యతో కలిసి పనిచేయాలనే ఆసక్తిని బహిరంగంగా వ్యక్తపరిచారు. అయితే ఈ విషయంపై మాత్రం బాలకృష్ణ ఏ సందర్భఃలోనూ స్పందించలేదు. ఇద్దరు దిగ్గజ హీరోల చరిష్మా, వారి మార్కెట్ పరిధి విభిన్నంగా ఉంటాయి. ఒకే సినిమాలో ఇద్దరు హీరోలను సరిసమానంగా చూపించడం ఏ ఒక్కరి అభిమానులకు కూడా అసంతృప్తి కలగకుండా స్క్రిప్ట్ సిద్ధం చేయడం ఏ దర్శకుడికైనా అగ్నిపరీక్షే. సినిమా విడుదలైన తర్వాత వచ్చే పోలికలు, కలెక్షన్ల ప్రచారాలు కూడా ఇరువర్గాల మధ్య అనవసరమైన చర్చలకు..వివాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. ఇలాంటి అనేక వ్యాపార, వ్యూహాత్మక కారణాల వల్ల టాలీవుడ్ నిర్మాతలు కూడా ఈ సాహసానికి ముందుకు రారనేది స్పష్టమవుతోంది. మొత్తానికి కాలం ఎంతో మారుతున్నా? చిరు–బాలయ్య మల్టీస్టారర్ అనేది కేవలం వెండితెరపై అందని ద్రాక్షలాగే మిగిలిపోనుంది. ఏళ్ల తరబడి ఇండస్ట్రీని ఏలుతున్న ఇద్దరు మహానటులు కలిసి నటిస్తే చూడాలనే కోరిక అభిమానుల గుండెల్లో ఆలోచనగానే.. ఒక కలగానే మిగిలిపోతుందే తప్ప వాస్తవ రూపం దాల్చడం ప్రస్తుత పరిస్థితులలో అసాధ్యమనే చెప్పాలి.



ఒక విలాసవంతమైన రిసార్ట్‌లో ఎర్రని గౌనులో మెరిసిపోతున్న షామా సికందర్

06

20-10-2026

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN


## Fauzi Shoot Halted After Director's Injury?




No doubt, Rebel Star Prabhas' most-awaited period war drama 'Fauji', directed by talented filmmaker Hanu Raghavapudi, is taking film circles by storm. The film has been shooting on a prestigious scale for the last 15 days in a massive custom-built set erected at Kokapet in Hyderabad. However, director Hanu Raghavapudi sustained a minor leg injury on set during the busy shoot schedule, prompting the unit to take a short two-day break. Since the injury is not serious, regular shooting will resume without any disruption from Monday.

Currently, key sequences featuring Prabhas and the principal cast are being shot in the grand temple set and the Koneru backdrop at Kokapet. Set against a historical backdrop, particularly the Azad Hind Fauj era, the makers are confident that this period action drama will stun audiences with Hollywood-level visuals. Produced by Mythri Movie Makers on a massive budget with top-notch production values, the film stars Imanvi as the female lead opposite Prabhas.

## Nakul's First Reaction After His Eviction From Bigg Boss




Nakul Dhull was eliminated from Bigg Boss in the middle of last week. Nakul's fans were hurt by his sudden elimination, as they believed he would make a re-entry into the show during the weekend episode. Sadly, Nakul Dhull is not returning to the show. He shared his first Instagram story, which reads: "A huge thanks to the Bigg Boss team for giving me this opportunity. They worked so hard with me. I wish I could have contributed more and been of greater use to them. I believed I was evicted only because everyone in the house requested it, not because the situation was that bad. Ab khatam karte hain is mudde ko, aage badho" (roughly translated as "Now end this issue and move forward").

## Marathas Mighty!: Dhiraj, Schloesser Lead Team to Title in Archery Premier League




